క్లుప్తంగా

ముగిసిన ఉపాధ్యాయ శిక్షణ



మాట్లాడుతున్న గేట్స్ డైరెక్టర్ వీకే వాణి

గుత్తి: పట్టణ శివారులోని గేట్స్ ఇంజనీరింగ్ కాలేజీలో 12 రోజులుగా ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఇస్తున్న డిజిటల్ ఎడ్యుకేషన్ శిక్షణ శనివారం ముగిసింది. నాడు–నేడు కార్యక్రమంలో భాగంగా గుత్తి, గుంతకల్లు, పామిడి, వజ్రకరూరు మండలాల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులకు గేట్స్ అధ్యాపకులు చంద్ర, రఘు డిజిటల్ ఎడ్యుకేషన్‌పై శిక్షణ ఇచ్చారు. గేట్స్ ఎండీ రఘునాథ్‌రెడ్డి, డైరెక్టర్ వీకే వాణి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ విప్లవానికి శ్రీకారం చుట్టిందన్నారు. ప్రపంచంలోనే ఏపీ డిజిటల్ ఎడ్యుకేషన్‌లో ప్రథమ స్థానంలో నిలుస్తుందన్నారు. ఎండీ రఘునాథ్‌రెడ్డి, డైరెక్టర్ వాణిని ఉపాధ్యాయులు సత్కరించారు. ఎంఈఓ రవి నాయక్, ఉపాధ్యాయులు శ్రీధర్‌గౌడ్, రాధిక పాల్గొన్నారు.

తాడిపత్రి: టెక్ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ ఎడ్యుకేషన్‌పై ఉపాధ్యాయులకు 12 రోజుల పాటు జరిగిన శిక్షణ శనివారం ముగిసింది. ప్రభుత్వ పాఠశాలల్లో టచ్ స్క్రీన్‌ల ద్వారా సులభంగా పాఠ్యాంశాలను ఎలా బోధించాలన్న వాటిపై శిక్షణ ఇచ్చినట్లు ఎంఈఓ నాగరాజు తెలిపారు. టెక్ కళాశాల చైర్మన్ రమేష్‌రెడ్డి, ప్రిన్సిపాల్ ఈవీ సుబ్బారెడ్డి , డీఓఏ నటరాజేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీ



పిల్లలతో మాట్లాడుతున్న సూపర్‌వైజర్ నాగేశ్వరి

గుత్తి: గుత్తి ఆర్‌ఎస్‌లోని పద్మనాభయ్య ఫ్యాక్టరీ, హోరబ్ చర్చి ఏరియాలోని అంగన్‌వాడీ కేంద్రాలను శనివారం ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగేశ్వరి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు. టీహెచ్ఆర్‌పై ఆరా తీశారు. అంగన్‌వాడీ టీచర్లు నాగలక్ష్మి, అమర జ్యోతి, ఆయాలు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ



రవి మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి

యాడికి: మండల కేంద్రానికి చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త పైపుల రవి అనారోగ్యంతో శనివారం తెల్లవారుజామున మృతి చెందాడు. ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తనయుడు కేతిరెడ్డి సాయి ప్రతాప్ రెడ్డి యాడికి చేరుకొని రవి మృత దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రవి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు, సర్పంచు అనురాధా, ఉప సర్పంచు కాసా చంద్రమోహన్, ఎంపీటీసీలు వెంకటనాయుడు, నాగరాజు, రామ్మోహన్ ఉన్నారు.

అట్రాసిటీ కేసు నమోదు

తాడిపత్రి: ఆలూరుకు చెందిన వ్యక్తిపై పోలీసులు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు. రూరల్ ఎస్ఐ మహమ్మద్ గౌస్ వివరాల మేరకు.. గ్రామంలో ప్రభాకర్‌రెడ్డి, మరియమ్మ పొలాల పక్కనున్న పోరంబోకు భూమిని ఇద్దరూ సాగు చేస్తున్నారు. శనివారం పొలం హద్దుల విషయమై ఇద్దరి మధ్య గొడవ జరిగింది. ఈక్రమంలో ప్రభాకర్‌రెడ్డి తనను కులం పేరుతో దూషించినట్లు మరియమ్మ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు ప్రభాకర్‌రెడ్డిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

పాముకాటుతో వ్యక్తి మృతి

యల్లనూరు: పాము కాటుతో ఓ వ్యక్తి మృతి చెందాడు. స్థానికులు తెలిపిన మేరకు... యల్లనూరు మండలం చింతకాయమంద గ్రామానికి చెందిన నిమ్మకాయల వెంకట రవీంద్ర (48) శనివారం ఉదయం బాత్‌రూంలోకి వెళ్లి ముఖం కడుక్కుంటుండగా పాము కాటేసింది. విషయాన్ని కుటుంబసభ్యులకు తెలిపి ఆస్పత్రికి ప్రయాణమయ్యే లోపు మృతి చెందాడు. మృతుడి భార్య యశోద ఫిర్యాదు మేరకు ఎస్ఐ రామకృష్ణ కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

వలంటీర్ సేవలు మరువలేనివి



పామిడిలో కరోనా సమయంలో సేవలందిస్తున్న వలంటీర్ చాంద్‌బాషా

పామిడి: అది కరోనా ఫస్ట్ వేవ్. అప్పటికే కరోనా ప్రళయ తాండవానికి రాష్ట్రంలో ఎంతో మంది అశువులుబాశారు. అయినప్పటికీ ఏమాత్రం కరోనా వైరస్‌కు వలంటీరు చాంద్‌బాషా భయపడలేదు. కరోనా బాధితుల వద్దకే వెళ్లి వారి ధైర్యం నూరిపోశాడు. నిత్యవసరాలు, మందులు ఇళ్ల వద్దకే తెచ్చి ఇచ్చాడు. ఎలాంటి ఆటంకం కలగకుండా ప్రభుత్వ పథకాలు చేరవేశాడు. ఆపత్కాలంలో వలంటీర్ చాంద్‌బాషా ప్రాణాలు సైతం ఫణంగా పెట్టి కరోనా బాధితులకు సేవలందించడాన్ని ప్రజలు ఇప్పటికీ గుర్తు చేసుకుంటున్నారు. వలంటీర్ సేవలు మరువలేనివని అంటున్నారు.

వలంటీర్లకు వందనం

వలంటీరే దేవుడు



కరోనా కష్టకాలంలో వలంటీరే దేవుడిలా సపర్యలు చేశాడు. మొదటి కరోనా వేవ్‌లో నేను, నా భర్త కే నారాయణమూర్తి, కుమారుడు కే రవీంద్రకుమార్ కరోనా బారినపడ్డాం. ప్రాణాపాయ స్థితిలో మా వార్డు వలంటీరు చాంద్‌బాషా తన ప్రాణాలు సైతం లెక్కచేయక మూడువారాలు ఇంటికే వచ్చి మందులు ఇచ్చి ధైర్యం చెప్పాడు. నిత్యవసరరాలు తెచ్చి ఇచ్చాడు. మా ప్రాణాలు కాపాడాడు.

-కే చంద్రకళ, మెయిన్‌బజార్ వీధి, పామిడి

కరోనా బాధితులకు అన్నీ తానై..



కోవిడ్ బాధితురాలికి ధైర్యం చెబుతున్న వలంటీర్ పెద్దిరాజు

యల్లనూరు: కరోనా ప్రతి ఒక్కరి జీవితంలో మరచిపోలేని భయాన్ని కలగజేసింది. ప్రధానంగా కరోనా బాధితుల ప్రాంతాల్లో రెడ్‌జోన్‌గా ప్రకటించడంతో వారు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. ఆ ప్రాంతాల్లో రోజుల తరబడి జన సంచారం లేకపోవడంతో వారు దిక్కుతోచని పరిస్థితిని ఎదుర్కొన్నారు. అలాంటి పరిస్థితుల్లో నేనున్నానంటూ వలంటీర్లు ముందుకు కదిలారు. నిత్యం కరోనా బాధితుల ఇళ్లకు వెళ్లి వారికి అన్ని విధాలుగా అండగా నిలబడ్డారు. ఇందులో గొడ్డుమర్రి వలంటీర్ పెద్దిరాజు ఒకడు. కరోనా బాధితులకు ధైర్యం చెప్పడంతోపాటు వారికి కావాల్సినవి సమకూర్చాడు. ఇప్పటికీ కరోనా బాధితులు పెద్దిరాజు సేవలను తలచుకుంటారు. వలంటీర్ వల్లే మా ప్రాణాలు నిలిచాయని చెబుతున్నారు.

నా ప్రాణం నిలబెట్టాడు



2019 కరోనా మహమ్మారి నుంచి నేను బయటపడ్డానంటే వలంటీర్ పెద్దిరాజు వల్లే. నాకు అన్నీ తానై చూసుకోవడంతోనే ప్రాణాలను నిలబెట్టుకున్నాను. పదిరోజుల పాటు మా పరిస్థితి అధ్వానంగా ఉండేది. మందులు, ఆహార పొట్లాలను పెద్దిరాజు తీసుకొచ్చేవాడు. - రమేష్, వీఆర్ఏ గొడ్డుమర్రి

గురుకుల పాఠశాలల్లో డిజిటల్ విప్లవం

గుత్తి: ప్రభుత్వ గురుకుల పాఠశాలల్లో డిజిటల్ విప్లవం వచ్చిందని ఆర్‌వీఎస్(రాయలసీమ విమోచన సమితి) జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని ఏపీ గురుకుల బాలికల పాఠశాలలో శనివారం ఆర్‌వీఎస్ ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరిక అధికమైందన్నారు. విద్యార్థులకు అనుగుణంగా సీట్లను పెంచాలని డిమాండ్ చేశారు. ఆర్‌వీఎస్ నాయకులు వెంకటరామిరెడ్డి, గురు శంకర్, కోటేశ్వరరావు, కాశీరావు, జ్ఞానేశ్వర రెడ్డి, ప్రిన్సిపాల్ భ్రమ రాంబ , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రౌడీషీటర్లకు కౌన్సెలింగ్

పెద్దపప్పూరు: స్థానిక పోలీస్‌స్టేషన్‌లో డీఎస్పీ గంగయ్య శనివారం మండలంలోని రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. గొడవలకు దిగకుండా ప్రశాంతంగా జీవించాలని సూచించారు. సీఐ శంకరరెడ్డి, ఎస్ఐ ఖాజాహుస్సేన్ ఉన్నారు.

బాబుకు వయస్సు పెరిగినా బుద్ధి పెరగలేదు



చంద్రబాబు దిష్టిబొమ్మను దహనం చేస్తున్న పైలా నర్సింహయ్య, వలంటీర్లు, నాయకులు

బుక్కరాయసముద్రం: ప్రతిపక్ష నేత చంద్రబాబుకు వయస్సు పెరిగినా బుద్ధి పెరగలేదని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య విమర్శించారు. వలంటీర్ల వ్యవస్థపై చంద్రబాబు వ్యాఖ్యలకు నిరసనగా శనివారం సాయంత్రం బీకేఎస్‌లో వలంటీర్లు, నాయకులతో కలసి సొసైటీ కార్యాలయం నుంచి అనంతపురం తాడిపత్రి రహదారిపైకి చంద్రబాబు దిష్టి బొమ్మకు చెప్పుల దండవేసి పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. అనంతరం రహదారిపై దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా పైలా నరసింహయ్య మాట్లాడుతూ దేశంలో సీఎం వైఎస్ జగన్ దేశంలో ఏ ముఖ్యమంత్రి చేపట్టనివిధంగా వలంటీర్ వ్యవస్థ ఏర్పాటు చేసి 50 కుటుంబాలకు ఒక వలంటీర్‌ను నియమించారన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వలంటీరు వ్యవస్థపై ప్రశంసిస్తున్నారని తెలిపారు. అత్యుత్తమ సేవలందిస్తున్న వలంటీర్లను చెప్పుతో కొట్టాలని చంద్రబాబు వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటన్నారు. అనంతరం వలంటీర్ల పనితనంపై ఆయన వలంటీర్ కాళ్లు మొక్కారు. ఎంపీపీ సునీత, జెడ్పీటీసీ భాస్కర్, సర్పంచ్ పార్వతి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నరేష్, నాయకులు పూల నారాయణస్వామి, కొండమ్మ, ముత్యాల శీన, జేసీఎస్ మండల కన్వీనర్ బయపరెడ్డి, చేపల రమణ, శ్రీనివాసరెడ్డి, సాకే లక్ష్మీనారాయణ, పురుషోత్తం, కొండన్న పాల్గొన్నారు.

టెన్త్ టాపర్లకు నగదు ప్రోత్సాహకాలు

పామిడి: స్థానిక టీసీహైస్కూల్‌లో టెన్త్‌లో ప్రతిభచాటిన విద్యార్థులను శనివారం 1990–91 టెన్త్ బ్యాచ్ విద్యార్థులు నగదు బహుమతుల అందజేశారు. స్కూల్ ఫస్ట్ వచ్చిన విద్యార్థిని కే రమ్యకృష్ణకు రూ.5వేలు, రెండోస్థానం సాధించిన విద్యార్థిని జీ ఫిర్దోజ్ భానుకు రూ. 3వేలు, మూడో స్థానంలో నిలిచిన విద్యార్థిని ఏ మన్వితకు రూ.2 వేలు నగదు అందించారు. అలాగే మ్యాథ్స్‌లో 97 మార్కులు సాధించిన విద్యార్థి గోవర్ధన్‌కు పూర్వ విద్యార్థి, ప్రస్తుత ఆర్ట్స్ కాలేజ్ ప్రొఫెసర్ టీ శ్యామ్‌ప్రసాద్ రూ.2116, మరో పూర్వ విద్యార్థి కొట్టూరు శ్రీనివాసులు అదే సబ్జెక్ట్‌లో 92 మార్కులు సాధించిన కే రమ్యకృష్ణకు రూ.2116 చొప్పున నగదు బహుమతి ఇచ్చారు. 1981–82 టెన్త్ బ్యాచ్ విద్యార్థులు ఎంవీఐ బీ వరప్రసాద్, డాక్టర్ మైనుద్దీన్, ఎల్ శీనా, కోకిల భాస్కర్ టెన్త్‌లో స్కూల్ ఫస్ట్ వచ్చిన కే రమ్యకృష్ణకు రూ.15 వేలు, సెకండ్ వచ్చిన జీ ఫిర్దోజ్ భానుకు రూ.10 వేల చొప్పున నగదు అందించారు. 1990–91 టెన్త్ బ్యాచ్ విద్యార్థులు పరదేశి అనిల్‌కుమార్‌రాజా, బుజ్జిబాబు, గాదిలింగప్ప, షఫీ, నాగరాజు, బాబా సలాం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జగనన్న పాలన దేశానికే ఆదర్శం

- ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి



టి.కొత్తపల్లిలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి

గుత్తి రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పరిపాలన దేశానికే ఆదర్శంగా నిలిచిందని ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి పేర్కొన్నారు. శనివారం టి.కొత్తపల్లి, తొండపాడు గ్రామాల్లో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఆయా గ్రామాలకు వచ్చిన ఎమ్మెల్యే వైవీఆర్‌ను వైఎస్సార్‌సీపీ నాయకులు మేళతాళాలు, తప్పెట్లతో ఘన స్వాగతం పలికారు. తొండపాడు బొలికొండ రంగనాథ స్వామి ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామాల్లో ప్రతి గడప వద్దకూ వెళ్లి నాలుగేళ్లలో అందిన లబ్ధిని వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకొని వాటికి పరిష్కారం చూపేందుకే సీఎం జగన్ గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం ప్రారంభించారన్నారు. సచివాలయ వ్యవస్థ తీసుకొచ్చి ప్రజలకు కావాల్సిన అన్ని రకాల సేవలను వలంటీర్ల ద్వారా అందిస్తుంటే వారిపై కుట్రలు చేస్తున్నారన్నారు. గ్రామాల్లోనే ప్రజలకు ప్రభుత్వ సేవలు అందిస్తున్న సచివాలయ ఉద్యోగులపై కూడా పవన్ కల్యాణ్ అక్కసు వెళ్లగక్కుతున్నాడని విమర్శించారు. ఆయా గ్రామాల్లో అనారోగ్యాలతో బాధ పడుతున్న వారికి ఎమ్మెల్యే ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే దృష్టికి వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. మునిసిపల్ వైస్ చైర్‌పర్సన్ నైరుతిరెడ్డి, ఎంపీపీ గాండ్లపాటి విశాలాక్షి, జెడ్పీటీసీ రాధికాయాదవ్, సర్పంచ్‌లు నంద్యాల రాజేశ్వరి, రుక్మిణమ్మ, మార్కెట్ యార్డు చైర్‌పర్సన్ సునీలా యాదవ్, స్థానిక నాయకులు ఎస్‌సీ.రంగయ్య, రామచంద్ర, సూర్యనారాయణ, రజనికాంత్, షేక్. దాదాబాషా, ఫరూక్, నాగరాజు, నాగరంగయ్య, ఈశ్వరయ్య, బాలన్న, ఈశ్వర్, మాజీ జెడ్పీటీసీ ప్రవీణ్‌కుమార్ యాదవ్, పురుషోత్తం యాదవ్, రామాంజనేయులు, నిజాంవలి, వేల్పుల సోమశేఖర్ యాదవ్, భాస్కర్, మల్లి, రమణ, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు శ్రీనివాస్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గోవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే జగనన్న లక్ష్యం

- ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి



35వ వార్డులో ధ్రువపత్రం అందిస్తున్న ఎమ్మెల్యే వైవీఆర్, చైర్‌పర్సన్ భవాని

గుంతకల్లుటౌన్: అర్హులైన నిరుపేదలందరికీ సంక్షేమ పథకాలు అందాలన్నదే సీఎం వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి లక్ష్యమని ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి తెలిపారు. శనివారం పట్టణంలోని 7,35 వార్డుల్లో కౌన్సిలర్ లింగన్న, వక్ఫ్‌బోర్డు జిల్లా ఉపాధ్యక్షుడు అహమ్మద్‌బాషా ఆధ్వర్యంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వలంటీర్ల పట్ల టీడీపీ,జనసేన పార్టీ అధినేతలు చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌లు చేసిన వ్యాఖ్యలను ఆయన తప్పుబట్టారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్.భవాని, అసిస్టెంట్ కమిషనర్ లావణ్య, ఆర్ఓ నాసిర్‌హుసేన్, మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఎస్‌వీఆర్.మోహన్, సచివాలయాల కన్వీనర్ ఖలీల్, మాజీ పట్టణాధ్యక్షుడు ఎద్దుల శంకర్, వార్డు నాయకులు మహదేవ, సాంబ, తదితరులు పాల్గొన్నారు. 22వ వార్డులో కౌన్సిలర్ వెంకటలక్ష్మి ప్రజలకు ధృవీకరణపత్రాలను అందజేశారు.

గుత్తి: మున్సిపాలిటీలోని 5వ వార్డు సచివాలయంలో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 584 మందికి సర్టిఫికెట్లు అందజేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, కమిషనర్ శ్రీనివాసులు, వైస్ చైర్‌పర్సన్ బిందె వరలక్ష్మి, కౌన్సిలర్లు పుష్పావతి, లక్ష్మిరాణి, ఖాజా ఖాన్, వరదరాజులు, వెంకటసుబ్బయ్య, గుత్తి టౌన్ సచివాలయ కన్వీనర్ రంగస్వామి, వార్డు ఇన్‌చార్జ్‌లు హమాలి రామాంజి, సునీల్, డీటీ లలితమ్మ పాల్గొన్నారు.

పామిడి: దేవరపల్లి సచివాలయ ఆవరణలో శనివారం సర్పంచ్ వై సూర్యనారాయణ అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. వైస్ ఎంపీపీ నక్కా సౌభాగ్య, మండల స్పెషలాఫీసర్ అప్పాజీ, తహసీల్దార్ ఆర్‌వీ సునితబాయి, ఎంపీడీఓ డీ ప్రభాకర్‌నాయక్, ఈఓఆర్డీ బీవీ శశికళ పలువురికి ధ్రువపత్రాలు అందజేశారు. వైఎస్సార్‌సీపీ బీసీసెల్ రూరల్ కన్వీనర్ ఓబుళాపురం ఓబులేసు, రూరల్ బూత్ కన్వీనర్ ఆర్‌సీ వెంకట్రామిరెడ్డి, నక్కా ఓబులేసు, ఆదినారాయణ, శీనా, సీఐ రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శింగనమల: సలకంచెరువు గ్రామ సచివాలయం వద్ద శనివారంజగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. డీసీఎంఎస్ డైరెక్టర్ శ్రీరామిరెడ్డి పలువురికి సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. తహసీల్దార్ ఈశ్వరమ్మ, ఎంపీడీఓ నిర్మలాకుమారి, సర్పంచ్ ఆదినారాయణ, వైస్ ఎంపీపీ నరసింహులు, గాండ్ల కార్పొరేషన్ డైరెక్టర్ నరసయ్య, వైఎస్సార్‌సీపీ రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు ఎన్‌వీ నారాయణ, నాయకులు రంగస్వామి, ఎంఈఓ–2 శివప్రసాద్ పాల్గొన్నారు.

యాడికి: నగరూరు, పుప్పాల గ్రామ సచివాలయాల్లో జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. ఎంపీడీఓ లక్ష్మినారాయణ, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు వెంకటరామిరెడ్డి, సీనియర్ వైఎస్సార్‌సీపీ నాయకుడు భోగాతి బ్రహ్మానందరెడ్డి 661 మందికి సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. సర్పంచులు భోగాతి రుక్మాంధరరెడ్డి, సంజీవరాయుడు, రాయలచెరువు నం:2 ఎంపీటీసీ నాగరత్న, పుప్పాల ఎంపీటీసీ జయప్రద పాల్గొన్నారు.

పెద్దవడుగూరు : చిత్రచేడులో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. తహసీల్దార్ నాగభూషణ, ఎంపీడీఓ కుళ్లాయిస్వామి 679 మందికి సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. 257 మంది ఆధార్‌కు ఫోన్ నెంబర్ లింక్ చేయించారు. సచివాలయ మండల కన్వీనర్ రాజశేఖర్, డీటీ వెంకటేశ్వరమ్మ, ఆర్ఐ శ్రీనివాసులు, ఈఓపీఆర్‌డి నాగేశ్వరశాస్త్రి పాల్గొన్నారు.

తాడిపత్రి: గన్నెవారిపల్లి సచివాలయం– 3లో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమానికి నిర్వహించారు. ఈసందర్భంగా పులువురికి సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. పంచాయతీ సెక్రటరీ రాజేష్ కుమార్‌రెడ్డి, వార్డు మెంబర్ అశ్వథ్ పాల్గొన్నారు.

యల్లనూరు: గడ్డంవారిపల్లి గ్రామ సచివాలయం వద్ద శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. జెడ్పీటీసీ భోగతి ప్రతాప్‌రెడ్డి , ఎంపీడీఓ వీరరాజు 55 మందికి సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. అనంతరం నిర్మించుకుంటున్న జగనన్న గృహాలను పరిశీలించారు. సర్పంచు గంగరాజు, మాజీ సర్పంచు లక్ష్మిరెడ్డి, నాయకులు రామకృష్ణారెడ్డి, డీటీ శ్వేత, హౌసింగ్ ఏఈ సుప్రజ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గార్లదిన్నె: పెనకచెర్ల, బూదేడు గ్రామ సచివాలయాల్లో శనివారం అధికారులు జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా మండల స్పెసల ఆఫీసర్ శాంతి, తహసీల్దార్ ఉషారాణి, ఎంపీడీఓ తేజోత్స్న ఆయా గ్రామాల్లో 1,098 మందికి సరిఫికెట్లు అందజేశారు. సర్పంచులు శివాంజనేయులు, బచ్చలన్న, ఎంపీటీసీ ధనుంజయ, ఈఓఆర్డీ వెంకటలక్ష్మి, సీఎస్‌డీటీ ధనలక్ష్మి పాల్గొన్నారు.

బుక్కరాయసముద్రం: కేకే అగ్రహారం సచివాలయంలో సర్పంచ్ భాగ్యలక్ష్మి అధ్యక్షతన శనివారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. అర్హులైన 303 మందికి సర్టిఫికెట్లు అందించారు. మండల ప్రత్యేకాధికారి శ్రీదేవి, జెడ్పీటీసీ భాస్కర్, ఎంపీడీఓ విజయ భాస్కర్, ఎంపీటీసీ రామచంద్ర, జేసీఎస్ మండల కన్వీనర్ బయపరెడ్డి పాల్గొన్నారు.

పెద్దపప్పూరు: జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా శనివారం సోమనపల్లి సచివాలయంలో అధికారులు 557 మందికి సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఎంపీడీఓ రామక్రిష్ణ పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ సీజ్

తాడిపత్రి అర్బన్: హుసేనాపురం గ్రామానికి చెందిన హర్షవర్దన్ అనే యువకుడు తన ట్రాక్టర్‌లో ఇసుకను తరలిస్తుండగా పట్టుకున్నట్లు సెబ్ అధికారి విజయ్‌కుమార్ తెలిపారు. ట్రాక్టర్‌ను సీజ్ తాడిపత్రి రూరల్ పోలీస్‌స్టేషన్‌కు అప్పగించామన్నారు.

శింగనమల: తరిమెల, సలకంచెరువు వంకల నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను శనివారం పోలీసులు పట్టుకున్నారు. ట్రాక్టర్లను సీజ్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

23న డీలర్ల మహాసభ

బుక్కరాయసముద్రం: ఈనెల 23న విజయవాడలో డీలర్ల మహాసభ నిర్వహించనున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు బాల నాగిరెడ్డి తెలిపారు. శనివారం మండల కేంద్రంలో డీలర్లతో సమావేశం నిర్వహించారు. సంఘం మండలాధ్యక్షుడు ముత్యాల రంగనాథ్, ఉపాధ్యక్షుడు సాకే లక్ష్మినారాయణ, గౌరవాధ్యక్షుడు పురుషోత్తం పాల్గొన్నారు.

సజావుగా వేలం

శింగనమల: శివపురం పెద్దమ్మ ఆలయంలో శనివారం టెంకాయలు, బొమ్మల విక్రయం వేలం పాట నిర్వహించినట్లు ఈఓ శోభ తెలిపారు. టెంకాయల విక్రయం రూ.8.90 లక్షలు, గాజులు, బొమ్మలు విక్రయం రూ.25 వేలకు వ్యాపారులకు దక్కించుకున్నారు. శాశ్వత హుండీ(45 రోజులు) ద్వారా రూ.1.40,450 వచ్చినట్లు ఈఓ తెలిపారు.

సంక్షిప్త సమాచారం

ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

పామిడి: స్థానిక బొడ్రాయి ఏరియాలో శనివారం ట్రాన్స్ ఏఈ మధుసూధన్‌రావు, సచివాలయాల పట్టణ కన్వీనర్ బీ ఆసిఫ్ ఆధ్వర్యంలో 160 కేవీ సామర్థ్యం గల కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేశారు. గతంలో 100 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ ఉండటంతో స్థానికులు లో ఓల్టేజీ సమస్యతో ఇబ్బందిపడేవారు. గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో వై వెంకట్రామిరెడ్డి సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయడంతో స్థానికులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

వృద్ధుడి ఆత్మహత్య

పెద్దవడుగూరు : కాశేపల్లిలో ఓ వృద్ధుడు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసుల వివరాల మేరకు.. గ్రామానికి చెందిన చిన్నసుంకిరెడ్డి(90) కొన్నేళ్లుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈక్రమంలో తీవ్రమనస్థాపానికి గురై శుక్రవారం రాత్రి ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరేసుకున్నాడు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు.

బస్సుయాత్ర జయప్రదం చేయండి

తాడిపత్రి అర్బన్: సేవ్ ఇండియా పేరుతో ఆగస్టు 16న నిర్వహించే బస్సు యాత్రను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్ పిలుపు నిచ్చారు. శనివారం స్థానిక ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో నియోజకవర్గ స్థాయి కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు 27,28వ తేదీల్లో నిర్వహించే వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి రంగయ్య, పట్టణ కార్యదర్శి చిరంజీవి, మండల కార్యదర్శి నాగరంగయ్య, రామాంజి, లక్ష్మినారాయణ, ఓబిరెడ్డి, కుళ్లాయప్ప పాల్గొన్నారు.

త్రుటిలో తప్పిన ప్రమాదం

గార్లదిన్నె: రామదాస్ పేట సమీపంలో 44వ జాతీయ రహదారిపై శుక్రవారం అర్ధరాత్రి 108 వాహనాన్ని ఐచర్ వాహనం ఢీకొన్న ఘటనలో ప్రమాదం తప్పింది. వివరాలు.. పామిడి వైపు నుంచి 108 వాహనంలో పేషెంట్‌తో అనంతపురం బయలుదేరారు. రామదాస్‌పేట సమీపంలోకి రాగానే పేషెంట్‌ను మరో 108 వాహనంలోకి షిఫ్ట్ చేస్తుండగా అదే సమయంలో గుత్తి వైపు నుంచి వస్తున్న ఐచర్ వాహనం ఆగి ఉన్న 108ను ఢీకొంది. ఆసమయంలో 108 వాహనంలో ఎవరు లేకపోవడంతో ప్రమాదం తప్పింది.

ఇద్దరికి తీవ్రగాయాలు

గుత్తి: కర్నూలు జిల్లా తుగ్గలి మండలం జొన్నగిరి గ్రామ సమీపంలో శనివారం బైక్ అదుపు తప్పి బోల్తా పడిన ఘటనలో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. వివరాలు..అనంతపురం పాపంపేటకు చెందిన హుస్సేన్ తన చిన్న తమ్ముడు గైబూష్‌తో కలిసి బైక్‌లో అనంతపురం నుంచి జొన్నగిరి వద్ద ఉన్న రాంపురం వెళ్లి తిరిగి బయలుదేరారు. జొన్నగిరి గ్రామ సమీపంలో బైక్ అదుపు తప్పి బోల్తా పడింది. ఘటనలో ఇద్దరికీ తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు వారిని 108లో గుత్తి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అనంతరం అనంతపురం తీసుకెళ్లారు.

వ్యక్తికి తీవ్ర గాయాలు

గుత్తి రూరల్: రజాపురం గ్రామ శివారులో 67వ నంబర్ జాతీయ రహదారిపై శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓవ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాలు.. యాడికి మండలం తూట్రాలపల్లి కొత్తపల్లికి చెందిన ఆదెప్ప కసాపురం నెట్టికంటుడి దర్శనానంతరం స్వగ్రామానికి బైక్‌పై బయలుదేరాడు. రజాపురం శివారులోని గురుకుల పాఠశాల ఎదురుగా వేగంగా వెళ్తున్న బైక్ అదుపుతప్పడంతో కిందపడ్డాడు. అపస్మారక స్థితిలో పడి ఉన్న అదెప్పను 108లో ప్రభుత్వాస్పత్రికి తరలించారు.వైద్యుల సూచన మేరకు అనంతపురం తీసుకెళ్లారు.